"ఓం భూర్భువఃస్వః"
ఆత్మీయ పరిజనులకు ఒక సందేశము.

మన భారతీయ సంస్కృతి లో 'గాయత్రి' కి ఎటువంటి విశిష్ఠ స్థానమున్నదో "తులసి" కి కూడా అంతే స్థానమున్నది. 'గాయత్రి' ని జపించేవారికి వారి ప్రాణములు రక్షింపబడితే 'తులసి' ని జపించేవారికి పూజించేవారికి ఆయురారోగ్యములు పుష్ఠిగా లభిస్తాయి. తులసి మాతగా, దేవతా వృక్షంగా భాసించి భారతీయులందరి చేత పూజలందుకుంటున్నది. అందువలన ప్రతిగృహము ఒక దేవాలయంగా మారాలంటే గాయత్రీ మంత్రంతో పాటు తులసి గాయత్రి విధిగా జపింపబడాలి. ప్రతి దేవాలయములో ప్రతి తీర్థములో 'తులసి' కి ప్రత్యేక స్థానము ఇస్తూవచ్చారు. నేడు విదేశీయులు సహితము తులసి లోని విశేషమును అంగీకరిస్తున్నారు. కావున ప్రతి గృహము లో తులసి వనమును పెంచవలసిన ఆవశక్యత వున్నది.

తులసి 24గంటలు ప్రాణవాయునందిస్తుంది. తులసి గాయత్రిని జపిస్తూ, తులసి తీర్థము సేవిస్తూ ఆ మాతయొక్క అనుగ్రహాన్ని అందరూ పొందాలనే పూజ్యగురుదేవులు వేదమూర్తి, తపోనిష్ఠ, పండిత శ్రీరామశర్మ ఆచార్య గారిచే రచింపబడిన గాయత్రీ మహావిజ్ఞాన్ 2వభాగములోని చతుర్వింశతి గాయత్రి లో తులసి గాయత్రిని తాంత్రిక పద్ధతిలో మనకందరికి సత్వర ఫలితాలనిచ్చే విధంగా ఒక నూతన ప్రణాళికను అందజేసారు. వారి సూక్ష్మావలోకన ప్రకారము నేటి నోబుల్ బహుమతి గ్రహీతలైన శాస్త్రజ్ఞుల నిర్దేశానుసారము రాబోయే రెండు మూడు సంవత్సరములలో పృధ్విగ్రహవాసులకు చేటు సంభవింపనున్నదని ధృఢంగా చెప్పుచున్నారు. మరియు వారు వ్రాసిన గ్రంధముల ద్వారా, మరియు మీడియా ద్వారా విస్కృత ప్రచారము చేయుచున్నారు. ఇటువంటి పరిస్థితులలో సత్యయుగ వాతావరణము రాగలదని యుగ ఋషులు వక్కాణిస్తున్నారు. ఈ భయోత్పాతముల నుండి సర్వప్రాణికోటిని రక్షించవలసిన బాధ్యత మన అందరిపై వున్నది. కనుక అందరము సంఘిటితమై, దీక్షబూని ప్రతి నిత్యము 1మాలగాయత్రి 9మాలలు తులసి గాయత్రిని చేయుటద్వారా లోక కళ్యాణమునకు కటిబద్దులమవుదాం. మనం మారితే యుగం మారుతుందిని నిరూపిద్దాం. మన యుగనిర్మాణ యోజన సత్సంకల్పము సంపన్నమైన తీరుతుంది.

"జైమహాకాల్ జై జై మహాకాల్"

తులసి గాయత్రి మంత్రము :-

**"ఓం శ్రీతులస్యై విద్మహే**
**విష్ణుప్రియాయై ధీమహి**
**తన్నో వృందా ప్రచోదయాత్"**

దీనికి సంబంధించిన ఏడు ముఖ్య సూత్రాలను చదువుటయేగాక అవగాహన చేసుకొని జీవితంలో ఆచరించాలి.

1.సేవాశక్తి, 2. దేశసేవాప్రవృత్తి 3. సత్య ప్రాధాన్యత 4. పతివ్రతము 5. పత్నీవ్రతము 6. ఆత్మశాంతి
7. పరదుఃఖ నివారణ.

(1)గమనికః- గాయత్రి మహావిజ్ఞానం 2వభాగము పేజీ నెం-172 మరియు 174 పేజీ

(2) షట్కర్మలను పూర్తిగావించుకొని జపం చేయాలి. 1గ్లాసులో తులసి దళమును నీరు నింపుకొని ఆనీటిని ఆచమనకు అర్ఘ్యమునకు ఉపయోగించాలి. పవిత్రకరణమునుండి వ్రతధారణ వరకు పూర్తిచేసి జపాన్ని ప్రారంభించాలి.

--జైగురుదేవ్--